పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 20.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 295 ‖ వెల (Price) రూ.8.00 | పేజీలు: 8+12+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 8+12+ 32 Pages SUNDAY supplement | PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD | www.ntnews.com /ntdailyonline









## రాత చెరిపి.. రోత పని!

'కేసీఆర్ ఆనవాళ్లను లేకుండ చేస్తం' అని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇదిగో ఇక్కడ బీఆర్‌ఎస్ వాల్ రైటింగ్‌లను చెరిపే పనిలో పడ్డరు. ఈ నెల 27న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలన్న పిలుపుతో బీఆర్‌ఎస్ ఊరూరా వాల్‌రైటింగ్ చేయిస్తున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ సమీపంలో హైవే పక్కన కల్వర్టుకు బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్‌ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేరిట రాయించగా కాంగ్రెస్ నాయకులు దానిపై వైట్ పెయింట్ వేయించారు. పైగా ఉచిత బస్సు ప్రయాణం ప్రచార రాతలు రాసి తమ అక్కసు వెళ్లగక్కారు. అటుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దాన్ని చూసి కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. తమ సహనాన్ని పరీక్షించొద్దని ఆగ్రహం వ్యక్తంచేశారు. **– జయశంకర్ భూపాలపల్లి**

# ఎగరాలి జెండా .. కదలాలి దండు

తెలంగాణ ప్రజల గుండె ధైర్యం
గులాబీ జెండానే...



## 27న ఇంటిపార్టీ పండుగకు బస్సుల్లో బయలెళ్లాలె

"కాంగ్రెస్‌పై పెరగుతున్న వ్యతిరేకతను చూసి బీజేపీ నాయకులు సందట్లో సడేమియా తరహాలో ఆశపడుతున్నరు. ఇక అధికారం తమదేనని కలలు గంటున్నరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నరు. ప్రజల గొంతుకగా పోరాడుతున్న బీఆర్‌ఎస్ వైపే ఉంటరు. ఇందులో ఏ అనుమానంలేదు. మళ్లీ తెలంగాణ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌ఎస్ తుఫాను వేగంతో అధికారంలోకి వస్తది.

**-కేటీఆర్**

- **సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలె**
- **కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలె**
- **అనుమానం వద్దు.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తుఫాను వేగంతో అధికారంలోకి వస్తం : కేటీఆర్**
- **సనత్‌నగర్ నేతలతో సభ సన్నాహక సమావేశం**

హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తేతెలంగాణ) : 'ఊరూరా.. వాడవాడలా గులాబీ జెండాలు ఎగరేసి హోరుగా నినదిస్తూ.. దిక్కులదిరేలా జై కొడుతూ ఈ నెల 27న ఇంటిపార్టీ ఆవిర్భావ సభకు దండులా కదంతొక్కాలె' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా జెండా గద్దెలు లేకుంటే నిర్మించుకోవాలని, మరమ్మతులుంటే చేయించుకోవాలని సూచించారు. బస్సుల్లో బయలుదేరి సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, › 3వ పేజీలో

## మూసీ ముసుగు.. అవినీతి మురుగు

- **గ్యారెంటీలకు నిధుల్లేవంటూనే మూసీకి 1.50 లక్షల కోట్లు పెడుతామని గప్పాలు**
- **పునరుద్ధరణతో మురిసే రైతులెందరు?**
- **సుందరీకరణతో వచ్చే ఉద్యోగాలెన్ని?**
- **హైడ్రా పేరిట రేవంత్ సర్కార్ అరాచకం**
- **కోర్టు సెలవుల్లో బడుగులపై ప్రతాపం**
- **సర్కారు తీరుతో అన్నిరంగాలు కుదేలు**
- **హెచ్‌సీయూ భూముల్లో అనేక అక్రమాలు**
- **అయినా పట్టించుకోని మోదీ సర్కారు**
- **ప్రధాని మోదీతో మైత్రితోనే నేషనల్ హెరాల్డ్ స్కాంపై రేవంత్‌రెడ్డి మౌనం** › 2
- **బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**

# కంచ గచ్చిబౌలిలో ముమ్మాటికీ పర్యావరణ విధ్వంసమే!



- **అభివృద్ధి చేస్తామని నాశనం చేస్తున్న సర్కార్**
- **అటవీ సంపదపై దాడిని ఇకనైనా ఆపేయాలి**
- **సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలి**
- **ఆ స్థలంలో అడవిని పునరుద్ధరించాలి**

**67 మంది విశ్రాంత సివిల్ సర్వెంట్ల బహిరంగ లేఖ**

*సంతకం చేసిన వారిలో ప్రధాని మాజీ సలహాదారు, మాజీ డీజీపీ, మాజీ హోం సెక్రటరీ, ఐఏఎస్, ఏపీఎస్, ఐఎఫ్‌ఎస్, ఐఆర్‌ఎస్ అధికారులు*

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): కంచ గచ్చిబౌలి భూముల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సృష్టించిన విధ్వంసాన్ని తప్పు పడుతూ విశ్రాంత సివిల్ సర్వీసెస్ అధికారులు తమ గళం విప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేసిన తామంతా రాజ్యాంగ ఉల్లంఘనలకు వ్యతిరేకంగా ఐక్యమయ్యామని పేర్కొంటూ కంచ గచ్చిబౌలిలోని అడవిని ధ్వంసం చేయడంపై ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ 2024లో జరిగిన ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, వృక్షాలు, జంతుజాలాన్ని కాపాడుతామని వాగ్దానం చేసి, అందుకు విరుద్ధంగా కంచ గచ్చిబౌలిలోని 100 ఎకరాల అటవీ ప్రాంతాన్ని బుల్డోజర్లు ఉపయోగించి నేలమట్టం చేసిందని మండిపడ్డారు. భారత ప్రధానికి మాజీ సలహాదారు టీకే నాయర్, కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి జీకే పిళ్లై, మాజీ జాతీయ భద్రతా సలహాదారు విజయలతా రెడ్డి, పంజాబ్ › 8వ పేజీలో

## రేవంత్ పర్యావరణ ప్రవచనం

- **కాలుష్యం భారీగా పెరిగి ఢిల్లీ నగరమే స్తంభించిపోయింది**
- **హైదరాబాద్‌లో కాలుష్యాన్ని కూడా అలాగే వదిలేద్దామా?**
- **ఢిల్లీ నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే ప్రకృతి క్షమిస్తుందా?**
- **జపాన్ తెలుగు సమాఖ్య ఆత్మీయ సమావేశంలో రేవంత్** › 8

## ఆ 2 వేల మందికీ నోటీసులిస్తారా?

- **వారందరిపైనా ఇలాంటి చర్యలే తీసుకుంటున్నారా?**
- **లేకపోతే కొందరినే టార్గెట్ చేశారని అనుకోవాలా?** › 8
- **గచ్చిబౌలి పోలీసులకు ఐఏఎస్ స్మితాసబర్వాల్ ప్రశ్నలు**

## భట్టి చెప్పినవి వట్టి మాటలే!

- **హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు కొట్టేస్తామని ప్రకటన**
- **రెండు వారాలు దాటినా పోలీసులకు అందని ఆదేశాలు** › 8
- **అక్రమ కేసులు వెంటనే కొట్టేయాలని విద్యార్థుల డిమాండ్**

## ● ఆఖరి తడి కోసం ఆందోళన..

చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వం సాగునీరు అందించి పంటను బతికించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో శనివారం ఆందోళనకు దిగారు. బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి జూలపల్లి, కుమ్మరికుంట, వడ్కాపూర్, పెద్దాపూర్ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు మూకుమ్మడిగా తహసీల్దార్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి పెద్దపెట్టున నినాదాలు చేస్తూ అక్కడే బైఠాయించారు. ఎస్సారెస్పీ డీ-83, 86వ ప్రధాన కాల్వల నుంచి వచ్చే సాగునీటిని ఇటీవల నిలిపివేశారని, కోతకొచ్చే దశలో నీటిని ఆపేస్తే ఎలాగని మండిపడ్డారు. తాము ఆలస్యంగా పంట వేశామని మరో వారం పాటు సాగునీరు విడుదల చేయాలని పట్టుబట్టారు. చివరికి పోలీసులు వచ్చి వారిని బలవంతంగా పంపించివేశారు.

*-జూలపల్లి, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ)*



## కష్టాల్లో రైతులు.. సంబురంలో సర్కారు!

- కష్టాలు పట్టించుకోకుండా రైతు మహోత్సవం
- 21-23 వరకు నిజామాబాద్‌లో నిర్వహణ
- ప్రభుత్వ తీరుపై అన్నదాతల మండిపాటు › 8
- కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనే దిక్కు లేదు
- రైతుభరోసా అందలేదు.. రుణమాఫీ పూర్తికాలే
- మరెందుకు ఈ ఉత్సవాలంటూ సూటి ప్రశ్నలు



హర్ష్‌గుప్తా | బనిబ్రత మాజీ | వావిలాల అజయ్‌రెడ్డి

## జేఈఈ టాపర్లలో ముగ్గురు మనోళ్లే..

- **24 మందికి నూటికి నూరు శాతం మార్కులు**
- **టాపర్స్‌లో ఇద్దరు బాలికలకు మాత్రమే చోటు**
- **110 మంది ఫలితాలను నిలిపివేసిన ఎన్టీఏ**
- **అడ్వాన్స్‌డ్ అర్హతకు పర్సంటైల్ కటాఫ్స్ ప్రకటన**
- **అడ్వాన్స్‌డ్ పరీక్షకు 23 నుంచి దరఖాస్తులు**
- **మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష** › 9

## ఒక్క హామీ నెరవేర్చారా?

- **ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి? ఏడాదిన్నరలో చేసిందేంటి?**
- **టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను నిలదీసిన టీపీపీటీయూ నేతలు** › 2
- **గిగ్ ముసాయిదాపై కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఆగ్రహం**




